## :: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 09.11.2020 ::

**01.** పల్లవి :

ఎంతని నుతియింతు రామరామ । యిట్టి నీ ప్రతాపము రామరామ ।
పంతాన సముద్రము రామరామ । బంధించ వచ్చునా రామరామ ॥ ॥ ఎంతని ॥

**02.** చరణం :

బలు సంజీవని కొండ రామరామ । బంటుచే దెప్పించితివి రామరామ ।
కొలదిలేని వాలిని రామరామ । ఒక్కకోల నేసితివట రామరామ ।
వెలయ నెక్కువెట్టి రామరామ । హరివిల్లు విరిచితివట రామరామ ।
పెలుచు భూమిజను రామరామ । పెండ్లాడితివట రామరామ ॥ ॥ ఎంతని ॥

**03.** చరణం :

శరణంటే విభీషణుని రామరామ । చయ్యన గాచితివట రామరామ ।
బిరుదుల రావణుని రామరామ । పీచమడచితివట రామరామ ।
ధరలో జక్రవాళము రామరామ । దాటి వచ్చితివట రామరామ ।
సురలు నుతించిరట రామరామ । నీచొప్పు యికనదియెంతో రామరామ ॥ ॥ ఎంతని ॥

**04.** చరణం :

సౌమిత్రి భరతులు రామరామ । శత్రుఘ్నులు దమ్ములట రామరామ ।
నీ మహత్త్వము రామరామ । నిండె జగములెల్లా రామరామ ।
శ్రీమంతుడ వన్నిటాను రామరామ । శ్రీ వేంకటగిరి మీది రామరామ ।
కామిత ఫలదుడవు రామరామ । కౌసల్యానందనుడవు రామరామ ॥ ॥ ఎంతని ॥

\- - -